నిజమైన కథ

★★ ఆత్మోద్ధరణ

గత ద్వితీయ ప్రపంచయుద్ధంలో శ్రీ వెంకటాద్రిగారు భారత నావికదళంలో పనిచేస్తున్నప్పుడు, కౌలాలంపూరు వెళ్ళడం తటస్థించిందట. అక్కడ వారు పొందిన ఒక విచిత్రానుభవాన్ని ఈ కథలో పొందుపరిచారు. యుద్ధంమూలాన సమాజంలో ఉత్పన్నమయ్యే ఘోరాలిస్థానాలను దాటడమే ఈ కథ ప్రధానోద్దేశ్యం.

—ఎడిటర్.

శ్రీ తోట వెంకటాద్రి

సమయం: పందొమ్మిది వందల నలభై ఆరుదో భీకరవత్సరం అక్టోబరు - నవంబర్ ల మధ్య.

మలాకా జలసంధిలో వారం రోజులు మందుగనులు తుడిచివేసిన తర్వాత, మా ఓడలు కొలంబర్ క్లీనింగ్ నిమిత్తం స్వెటన్‌హాం రేవు చేరాయి. స్వెటన్‌హాం రేవుకు కౌలాలంపూర్ ముప్పై ముప్పైఅయిదు మైళ్ల దూరంలో ఉంది. అంతా పాతికమంది నావికులం కలిసి, మూడు పూటలు అనుమతి తీసుకుని, కౌలాలంపూర్‌కు బయలు దేరాము.

స్వెటన్‌హాం చిన్న పట్టణం. దానిని అనుకునే క్లాంగ్ అనే యింకొక చిన్న పట్టణంఉంది. క్లాంగ్ నుంచి మిలిటరీ ట్రక్కులు కౌలాలంపూర్‌కు పోతూ ఉంటాయి. పదుగురైదుగురు ఇండియన్ డ్రైవరే మమ్మల్ని కౌలాలంపూర్ తీసుకువెళ్ళడానికి నిరాకరించారు. అప్పటికే పన్నెండు గంటలయినందువల్ల కౌలాలంపూరుకు ఎలా వెళ్ళడమా, అని మాలో చాలా మందినిరాశచెందారు. చివరికొక ఇంగ్లీషు డ్రైవరు కనికరించి మమ్మల్ని తీసుకువెళ్ళడానికి అంగీకరించారు. అతని దయార్ద్రహృదయానికెంతో మెచ్చుకొంటూ, ట్రక్కులో యెక్కాము.

క్లాంగ్‌నుంచి కౌలాలంపూరువరకూ మంచి సిమెంటురోడ్డు ఉంది. రోడ్డు కిరువైపులా రబ్బరు తోటలూ, కొబ్బరి, అరటిచెట్లూ. యింకా నానా విధ వృక్షజాతులూ,—అంతా నవత క్యామల ప్రదేశం కన్నులకింపు గొలుపుతుంది.

కౌలాలంపూరు రైల్వే స్టేషను ముందు ట్రక్కు దిగి, ఆ డ్రైవరుకు ధన్యవాదాలర్పించాము. పాయంత్రం మళ్ళీ ఆరుగంటలకు తాను ట్రక్కును క్లాంగ్‌కు తీసుకువెళ్లతానని, మేము రావచ్చునని, యెంతో ఆప్యాయంగా, ఆ ఇంగ్లీషు డ్రైవరు మాతో అన్నాడు. మాలో కొందరు వరేవెళ్ళారు.

మేము పాతికమంది జట్లు. జట్లుగా విడిపోయి కౌలాలంపూర్ పట్నంలో ప్రవేశించాము ఉత్సాహంగా నేనూ, మండల్, నాయరూ, ముగురం ఒక జట్టు. నాయరుకు కౌలాలంపూర్‌లో ఒక చుట్టం వున్నాడుకూడా. అందువల్ల పట్నం నలుమూలలూ బాగాచూచి, రాత్రికి నాయరుచుట్టం యింట్లో బసచేసి తెల్లవారి మళ్ళీ, యే మిలిటరీ ట్రక్కులోనో స్వెటన్‌హాం చేరుకోవచ్చని నిశ్చయించుకొన్నాము.

ఫలానావ్యక్తి. పైరుబిగేసులో పనిచేసేవారు, అయన ఎక్కడుంటాడంటూ, వాళ్ళనూ, వీళ్ళనూ విచారించి, నాయరు చుట్టం ఇంటికి తెలుసుకో గల్గితిమి.

నాయరు చుట్టం మంచివాడు. మేం పోగానే బజ్జిచ్చి, మర్యాద చేశాడు. అయన జపాన్ ఆక్రమణలోగూడా వాళ్ళకు అనుకూలంగా ఉండి, ఆ ఉద్యోగమే నిర్వహిస్తూ, పెళ్లాం, బిడ్డలూ, తానూ యేప్పిలేకుండా కాలం గడిపే, జపాను ఓటమి ఆనందకరం. మళ్లీ మందే రాజ్యం కాబట్టి, యేం పరవాలేదు స్థితిలో వర్తిస్తూ అయన తనను గురించి ప్రవంగవశాత్తు తెలిపాడు. అప్పట్లో, జపానువాళ్ళ విచక్షణారహితంగా ప్రజలను యెలా హింసించిందీ, అయన చెబుతుంటే మాకే యెంతో మనస్సు ద్రవించింది. అయన భార్య కంట తడిపెట్టింది. "మళ్ళీ పునర్జన్మ యెత్తామనుకోండి," అని అయన తన ప్రసంగాన్ని ముగించగానే, ఎట్టం తూర్చామని మేం ముగురం తేలాము.

కౌలాలంపూరు సుందరమైన పట్నం. రకరకాల మనుష్యులతో కళకళలాడుతూ ఉంటుంది. యుద్ధానికి పూర్వం యింకా బాగుండేది అనుకున్నాము. ధరలు విపరీతంగా ఉన్నా, కావలసిన వస్తువు అక్కడ దొరుకుతూనే ఉంది. ఒకచోట మువ్వన్నెల జాతీయ యుద్ధపతాకం కనబడ్డారు వాళ్లను చూస్తూంటే నాకు మహోత్సాహం వచ్చింది. "వీళ్లను ఏ లుపున నరికినా తప్పులేదు" అన్నాను "ఉద్రేకంతో". అందుకు నన్ను మండల్ వారించి, అబ్బీ! వీళ్ళు మనమాదిరి మనుషులే సుమా! మన మెందుకు నానికదళంలో చేరామో, వీళ్లూ కూడా అలాగే చేరారనుకో. పాపారణంగా యుద్ధాలను పాలకవర్గాలు సృష్టిస్తాయి. మనబోటి సామాన్య ప్రజలు బలి అవుతూ వుంటారని పెద్ద లంటారు. వెనుకనుండివీళ్లను నడిపించిన శక్తులుబలంటివి" అన్నాడు. అయినా,-అంతమాటా పై కెలియకుండా ప్రవర్తించడమా! అన్నాను నేను మళ్ళీ. అంత నాయరు యిదేదో కలహంలోకి దిగుతుం దనుకొని, "వాళ్లబుద్ధి మనకెందుకులే, పోనియ్యండోయ్" అంటూ నన్నూ, మండల్ని వర్జాడు.

సాయంత్రం ఆరుకావచ్చింది మేము తిరిగి తిరిగి అలసిపోయాము. నాయరు తన చుట్టం. యింటికి తోడనాకెళ్ళారు. హాలులో భోజనం చేసివస్తామని నేనూ, మండల్ అతనితో చెప్పాం మళ్లీ యింకో అర్థగంటసేపు అటూ యిటూ తిరిగాము నేనూమండలూ ఒక మద్రాసుహోటల్‌లో యిన్ని పెరుకుకుని తిని, హోటలు సేవకుడు పోదు కొంచెం ఆలస్యంచి బైటికి వచ్చాము. హోటలుకు కొంచెం దూరంలో సినిమాహాలు కన్పడుతుంది. "చిత్రం యింగ్లీషుదైతే త్వరలో ముగుస్తుంది పోదాం" అన్నాడు మండల్. అప్పట్లో మమ్మల్ని టికెట్లు లేకుండానే లోపలికి పోనిచ్చారు. సినిమా చూచి, తొమ్మిదీ, తొమ్మిదిం, బావుకే బయటికివచ్చి, వందుకోడానికని నాయరు చుట్టం యింటికి బయలుదేరిపోతున్నాము.

అదొక వంచు. విద్యుద్దీపాలు వెలుతురుకు కళ్ళుజిగుస్తున్నాయి మమ్మల్ని యెప్పటినుంచి వెంబడిస్తున్నాడో, ఒక చైనీయుడు "హలో!" అంటూ వెనుకనుంచి పిల్చాడు. "మీరు స్వెటన్‌హాం నుంచి వచ్చారులాగుంది!" అన్నాడు అయన మాదగ్గరకువచ్చి. అవునని తిలలాపాము నేనూ, మండల్.

"మీరు యీ రాత్రి యెక్కడుంటారు?" అని ప్రశ్నించాడు చైనీయుడు.

"ఇక్కడ మాకు తెలిసినవాళ్ళున్నారు. అక్కడ రాత్రికి వెళుకొని, తెల్లవారే లేచి, స్వెటన్‌హాం పోతాము" అన్నాము.

"సరే! అయితే" అని కొంచెం నవ్వుతూ, "మీకు జిగ్‌జిగ్ కావాలా?" అని అడిగాడు అయన.

అయితే అమెతో యింకా మాట్లాడడానికు కుతూహలం యెక్కువయింది నాకు.

"మీకు తరిదిండ్రులున్నారా?" అన్నాను.

"తండ్రి వృద్ధుడు. తల్లి చనిపోయింది." అన్నాడు.

"చిన్నిక్కడకు తీసుకొచ్చిన అతనికి వీళ్లూ యేమిటి సంబంధం?" అని అడిగాను

ఆ మాటకు ఆమె కొంచెం సేపటిదాకా జవాబు చెప్పలేకపోయింది. ఆమె కళ్లల్లో నీరు తిరిగినట్లు గమనించాను.

లోగా "అ?" అని మళ్ళీ నేను ప్రశ్నార్థకంగాఅమెతో అన్నాను.

"అయిన మా అన్నయ్య" అన్నాడు యింగ్ దగ్గుతికతో. ఆ మాట వినేసరికి నేను దిగ్భ్రమపడ్డాను. వళ్లంతా చెమటలుపోసి అయినదు నిమిషాలదాకా నోటమాట రాలేదు.

"అయితే మరి యీ పనేమిటి?" అన్నాను బిట్టదిరకు వ్యూహపర్చి.

"మీరు యిదంతా యెందుకడుగుతున్నారో నాకర్థం కావడంలేదు. మీరు చాలా మంచివారు లాగున్నారు." అని యింగ్ ఒక ఓట్టూర్పు విడిచింది.

"పరవాలేదు చెప్పు" అంటూ ఆ యువతికి కొంచెం దూరం జరిగాను.

"జపాను దాడికి ముందు మాకో యెలక్ట్రికల్ స్టోర్సు ఉండేది దానివల్ల ....." అని ఆమె కొంచెం ఆగి, "సైం చాలా అవుతుంది. ఇంకో అరు గంటల్లో యిమ్యాకబోతే మా అన్నయ్య నన్ను వంపేస్తాడు"

"అయితే మానే చెప్పు" అన్నాను.

"....దానివల్ల జీవనం చేస్తుండేవాళ్ళం జపాను వాళ్ళు మాసుకాలాన్ని కొల్లగొట్టారు. మా అన్నయ్య జైల్లోఎడి, చివరకో రాంతీయుని సహాయంతో యెలాగో ప్రాణాల్తో బైటపడ్డాడు. మా ఎదినెలల అమానుషత్వానికి బలిఅయిపోయింది. ఆ సమయంలో నేను కొంతమంది మిత్రులతో కలసి చాలాదూరాన ఉన్న ఒక పల్లెటూరు పారిపోయి అక్కడ కలదాచుకొన్నాను. పరిస్థితులు కొంచెం ఎల్లబడింతర్వాత మళ్లీ యింటికి వచ్చాను. తిండి కోసం మేము తిప్పలు పడవలసి వచ్చింది. యెలాగో మా అన్నయ్య కొంతమంది యువకుల్ని పోగుచేసి యీ వ్యాపారం ప్రారంభించాడు. ఇందులో యింకా యిద్దరికి భాగాలున్నవి. అయువతుల్ని పోషించేదిగూడా వీళ్లే.—"

"మరి నువ్వెందుకు రావా లిక్కడికి?" అన్నాను మళ్ళీ.

"ఇక్కడ దున్నవాళ్లు మీకు వద్దలేదనీ, చేతి కొచ్చిన డబ్బు విచ్చలవిడిగా పోతుందనీ, మా అన్నయ్య బలవంతంచేసి నన్ను లాక్కువచ్చాడు, నేను యెంత విచారించినప్పటికీ మా అన్నయ్య నిర్బంధం యెక్కువ కావడా ఇక్కడికు రావడం తప్పలేదు. నన్ను నేను ఖూనీ చేసుకొని ఇక్కడకు యిలా రావడం యిది మూడోసారి. యేంచేయాలి? ఆకలిమంట యెలువంటి పీడ కార్యాన్ని చేయడానికైనా నాపాపిలు జేస్తుంది" అంటూ యింగ్ బలబల కన్నీరు కార్చింది

ఈ మధ్యకు భాగస్థులు రోజూకొకరు చొప్పున పిలుకోవడం తిరుగుతూ ఉంటారనీ, ఒక రాత్రుడు మాకు. యింతటి నిర్బంధాని కోర్వజాలక విషయమింగి ప్రాణాలు విడిచిందనీ యింగ్ తెలిపింది. ఇదంతా వినేసరికి నాగుండె పేరిపోయింది. ఏమి మాట్లాడాలో తోచక అలాగే కూర్చున్నాను మందరంమీద. తలపించుకొని.

"మనేమీ పేదగా భావించవద్దు. మీగోర్కెం తీర్చుకోండి." అని యింగ్ కన్నీరు తుడుచుకుంది.

"అవసరంలేదు. నేను పోతాను. యింకగో ఉంచుకో" అని జేబులు నుంచి ఎది డాలర్లు తీస్తూ మందంమీదనుంచి లేచాను.

"అ?" అని యింగ్ అమితాశ్చర్యంతో లేచి నిలబడింది.

"తీసుకో యింగ్!" అని డబ్బు అమె కివ్వబోతానికి చెయ్యి చాచాను.

"నాకొద్దు మీకిష్టం లేకపోతే, మా అన్నయ్యతో చెప్పి, ముందు మీ రిచ్చిన అరు డాలర్లు, మళ్ళీ మీకిచ్చే యేర్పాటుచేస్తా" నన్నాది యింగ్.

వద్దమ్మాయీ! పరవాలేదు, ఈ డబ్బు నీ స్వంత ఖర్చుకు ఉపయోగించుగో." అని ఆమె గుప్పెట బలవంతంగాపట్టి ఎది డాలర్లు చేతుల్ పెట్టాను

"మీరింత కరుణామయులని నే ననుకోలేదు. అంకరుడు మిలిటరివాళ్ల మాదిరే అనుకున్నా"ను." అన్నాడామె.

"సరే! నేను పోతున్నాను" అని గదిలో బయటికి వచ్చేశాను.

"ఇదుగోండి! ఒక్క ప్రార్థన. మీ అడ్రసు యివ్వండి" "అప్పుడప్పుడు ఉత్తరాలు రాసి నా తృప్తిజన్య తెలుపుకొంటాను." అంటూ అడిగింది ఇ గి.

సరే యింటులో యేముంటుంది. అక్కడ కాయితం లేనందున, సిగరెట్టు కొట్టుమీద నా అడ్రసు వ్రాసి యింగ్‌కు యిచ్చాను: దాన్ని ఆమె తన లాల్చీలో భద్రంగా దాచుకుంది.

నేను ముందూ, ఆమె వెనకా మెట్లు దిగి కిందికి వచ్చాము.

"గంట సేపయింది. యిక్కో అయుతాలు" అన్నాడు చైనీయుడు. యింగ్ అతని కేదో చెప్పింది. కాని అయిన ఆమెపైపు చురకలు చూస్తూ, మళ్ళీ నన్ను గద్దించి అరగాను డబ్బు యివ్వమని. నా జేబులో వారికి పెట్టిన బిళ్ళ (అంటే, మన డు. 9-8-3) కన్నా యెక్కువ లేదు. మండల్ దగ్గర అరు డాలర్లు తీసుకొని ఆ చైనీయుడి కిచ్చివేశాను. అతిమానంతో క్రుంగిపోయా, తలవంచుకొని నిలబడ్డ యింగ్ వైపు యింకోసారి చూచి, గిరగిరా బైటికి వచ్చేశాను.

"ఏమయిందోయ్! యింకా పేచీపెట్టావేం? అడ్డా ఉన్నావేం?" అని అడిగింది మండ.

"ఏం లేదు మండల్! నా జీవితంలో యీ పీకల ఓ దారుణమైన అనుభవం." అని పైన జరిగినది యీయిట్టా మండల్‌కు చెప్పాను.

"అవును మరి! సామాన్యజనుల పాలిట మూలాన అసలే సతమత మవుతున్న ప్రజానీకం, యీ యుద్ధంవల్ల మరీ అవోగతి పాలయింది; తన నైజగుణాల్నే కోల్పోయింది; ఊహించ నలవి కాని దుస్థితికి లోనైంది. యింకో లెక్కా? మా బెంగాల్లో జరిగిన విషాద సంఘటనల్లో యిది యెన్నోవంతు అరీ" అన్నాడు మండల్.

"యేమో మండల్! ప్రపంచం యింత ఘోరంగా ఉంటుందని నే నెన్నడూ అనుకోలేదు"

"ఇందులో నాకేం ఆశ్చర్యం కలగడంలేదు." అంటూ, తననుగూడా ఒక యువతిని యేడుకో మన్నాడనీ, నాలాగు డాలర్లు అయినా దాదాపని ఆ జైనీయుడు ప్రాధేయపడ్డాడనీ, అయితే తాను నరేమిరా అంటే వసేమిరా అన్నాడనీ మండల్ కింద తాను గడించిన అనుభవాన్నిబాగా చెప్పాడు.

ఇలా మాట్లాడుకుంటూ నాయరు చుట్టం యింటికి వెళ్ళేసరికి ఒంటిగంట దాటిపోయింది. తెల్లవారి మిలిటరీ ట్రక్కులో స్వెటన్‌హాం చేరుకున్నాము. స్వెటన్‌హాం రేవులో అయిదు రోజులున్న తర్వాత, మళ్లీ మలాకా జలసంధిలో ఎదిరోజులు మందుగనులు తుడిచి. సింగపూరు వెళ్లి, అక్కడ మా ఓడలకు బాయిలరు క్లీనింగూ, కొంచెం మరమ్మత్తూ జేసుకుని, బ్రంకోమలీ మీదుగా సలైజీలు జనవరి ప్రారంభంలో బొంబాయి చేరాము.

"మాకు తరవాత నా నగర అడ్రసు తీసుకొన్నవి మాత్రమే కాని, యింగ్ నాకు ఉత్తరాలు వ్రాయొద్దంటా." అనుకొన్నాను మొదట్లో. కాని పాపం పీలయినప్పుడల్లా తన కష్టనిష్ఠురాలు తెలుపుతూ ఉత్తరాలు వ్రాస్తుండేది యింగ్. నేను కూడా వాటికి తగిన జవాబులు వ్రాసి పంపిస్తుండే వాణ్ణి.

అనునెల్ల కిందట ఆమె దగ్గరనుండి ఉత్తరం వచ్చింది, అదే చివరిఉత్తరం. మళ్లీ నేను రెండు వాక్కు వ్రాసినా జవాబు రాలేదు.

తన అన్నయ్య ఫూలయిండ్ల (ప్లవర్ హౌసెస్) వర్తకం మానుకున్నాడని ఒకవారి వ్రాసింది. ఇద్దరికీ తీవ్రమైన లేనాలిసాయాడ వచ్చి, తన స్థితి చాలా శోచనీయంగా ఉందని ఇంకోవారి వ్రాసింది. తనను ఏ చైనీయుడూ వివాహమాడడానికి అంగీకరించడంలేదని మరోవారి వ్రాసింది, తాను గెరిల్లా దళంలో చేరుతున్నానని చివరిసారి వ్రాసింది.

భర్తకు విషం పెట్టిన భార్యకు మరణశిక్ష

ఏలూరుజిల్లా జడ్జీ తీర్పు

(మన విలేకరి)

ఏలూరు, సెప్టెంబర్ 7.— వట్టిపు గోదావరి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సి. తులసీరాం మొదలియార్ మొన్న పాయంకాలం గోపాలపురం గ్రామ కాపరస్తురాలు పాపమ్మ గంగమ్మ తన భర్తకు పాలాయిలో విషం కలిపి ఇచ్చి చంపిన నేరానికై ఇండియన్ పీనల్ కోడ్ 302 వ సెక్షన్ క్రింద ఉరికి విధిస్తూ తీర్పు చెప్పారు.

మొదటి ముద్దాయి గంగమ్మ రెండవ ముద్దాయి మహమ్మద్ ఇస్మాయిల్‌తో రెండు వత్సరాల నుంచి దొంగతనంగా ప్రణయ వ్యాపారం సాగిస్తున్నదనీ నేరం జరుగుటకు రెండు మూడు నెలలకు పూర్వం మొదటి ముద్దాయి 3 వ ముద్దాయితో లేచిపోయి, 10 రోజు 15 రోజుల తరువాత తిరిగి వచ్చినదనీ, చనిపోయిన భర్త పాపయ్య వీరన్న ముద్దాయిలను కొట్టాడనీ, గత మే నెల 4 వ తారీఖున పాపయ్య వీరన్న తన ఇంటివద్ద మిత్రులతో పేకాట ఆడుతూ తన భార్యను మంచినీళ్లు యిమ్మన్నాడనీ, 1 వ ముద్దాయి గ్లాసుతో నీళ్లు ఇచ్చిందనీ, అది త్రాగి వీరన్న చేదుగా ఉన్నదంటూ కొంచెం సేపటిలో క్రింద పడి చనిపోయాడనీ, 1 వ ముద్దాయి ఇచ్చిన నీరు పారాయి వాసనికొట్టి నదనీ వ్రాసిక్యూషన్ కథనం.

ముద్దాయిలు తాము నేరం చేయలేదని వాదించారు.

అనేసర్లందరు ఏకగ్రీవంగా మొదటిముద్దాయి పాపాయి గంగమ్మ నేరం చేసిందనీ, రెండవ ముద్దాయి ఇస్మాయిల్ నేరంచేయలేదని అభిప్రాయమిచ్చారు.

అనేసర్ల అభిప్రాయంతో సెషన్స్ జడ్జి ఏకీభవిస్తూ మొదటిముద్దాయికి మరణశిక్ష విధించి, రెండవముద్దాయిని విడుదలచేస్తూ తీర్పుచెప్పారు.

(శేష పేజీ తరువాయి)

పై రెండు పేరాలలో చెప్పిన విషయాలను "క్యాంటిటీ కీపీ ఆఫ్ మనీ" అన్నారు ఆరికి కాస్త జ్ఞాన. దీనిని మనం ద్రవ్య సిద్ధాంతం అనుకుందాం. సంగ్రహంగా ఈ సిద్ధాంత స్వరూపం ఇది.

(1)ఏ దేశంలోనైనా డబ్బు విలువ, ఆ దేశంలో చెలామణిలో వున్న మొత్తం డబ్బు చెలామణిలో దాని తీవ్రతకు (వెలాసిటీ) విలోమంగా మారుతూ వుంటుంది.

పరిమితమైన డబ్బు మాత్రమే చెలామణిలో వున్నప్పుడు, ప్రతిమార్పాయి విలువ హెచ్చుగా వుంటుంది.

హెచ్చు మొత్తం చెలామణిలో వున్నప్పుడు ప్రతిమార్పాయి విలువ తక్కువగా వుంటుంది.

అర్థిక మాంద్యం వచ్చినప్పుడు తక్కువమొత్తం చెలామణిలోవుండి ధరలు చాలా తగ్గిపోయి ప్రతిమార్పాయికో హెచ్చు సరుకులు కొనడానికి వీలుంటుంది.

అర్థికంగా ఒడుదుడుకులు లేనప్పుడు, హెచ్చు మొత్తం చెలామణిలో వుండి ధరలు హెచ్చుగా వుండి ప్రతిమార్పాయికి తక్కువ సరుకులు కొనడానికి వీలుంటుంది.

2 ప్రత్యేకించి లోను ధరలసామాన్య ప్రమాణం, రెవర్). ఆదేశంలో చలామణిలోవున్న మొత్తం డబ్బు) చెలామణిలో దాని తీవ్రతకు సమానిగా మారుతూ వుంటుంది

పొద్ది మొత్తం చెలామణిలో వుంటే, ధరలు తగ్గినట్లుంటే

హెచ్చు మొత్తం చెలామణిలో వుంటే ధరలు ఎక్కువగా వుంటవి.

అర్థిక మాంద్యం వచ్చినప్పుడు, అవాయాలు తగ్గి పోయినప్పుడు సరుకుల ధరలు తగ్గడానికి ప్రయత్నిస్తవి.

అర్థికంగా ఒడుదుడుకులు లేనప్పుడు, అదనపు ఎక్కువగా వున్నప్పుడు, సరుకుల ధరలు పెరగడానికి ప్రయత్నిస్తవి.

—నరసింహారావు

నాణ్యతయే ఎల్లప్పుడు ముఖ్యం

My-Vash

మై-వాష్ బట్టల సబ్బు

వాడిన చలువ నిశ్చయమగును

తయారుచేయువారు: ది మైసూర్ వెజిటబిల్ ఆయిల్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, మద్రాసు

MVZ 12 T3

ఒక వాచ్‌కి ఆర్డరు ఇచ్చినయెడల ఒక అమెరికన్ పౌంటన్ పెన్, రెండు వాచ్‌లకు ఆర్డరు ఇచ్చినయెడల ఒక పెన్, ఒక పెన్సిల్ పెన్, ఒక డైరీయు ఉచితముగ ఇవ్వబడును.

ఉచితము

ఒక గడియారంతో ఉచితము.

రెండు గడియారాలతో ఉచితము.

ఏ-11 15-17 జ్యూవెల్స్ వాచీలు 5 సంవత్సరములకు మిగిలినవి 3 సంవత్సరములవరకును గ్యారంటీ ఇవ్వబడును. అన్ని వాచీలును, పార్శిల్ చేయబడుటకుముందు కమురులో శుభ్రము చేసియుండబడును. ప్రతి వాచ్‌కి, అందమైన స్టాండ్, పెర్‌పెట్ బాక్సు ఉచితముగ ఇవ్వబడును. పోస్టేజీ, ప్యాకింగ్, ఉచితము. వి. పి. ఆర్డర్ లు అంగీకరించబడును.

రౌండు వెంటర్ సెకండ్ (సైజు 10½)

01	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 22/-
302	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	25/-
305	క్రోమ్ స్టీల్‌బాక్	7 ..	32/-
311	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	7 ..	37/-
303	క్రోమ్ స్టీల్‌బాక్	15 ..	46/-
304	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	15 ..	48/-
328	క్రోమ్ స్టీల్‌బాక్, వాటర్ అండ్ షాక్ ప్రూఫ్ రేడియండయల్	15 జ్యూవెల్స్	65/-
329	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్, వాటర్ అండ్ షాక్ ప్రూఫ్ రేడియం డయల్	15 జ్యూవెల్స్	72/-

రౌండు చిన్న రకం (సైజు 10½)

306	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 19/-
307	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	24/-
193	క్రోమ్ స్టీల్‌బాక్	7 ..	32/-
394	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	7 ..	37/-
308	క్రోమ్ స్టీల్‌బాక్	15 ..	36/-
309	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	15 ..	43/-
324	20 మైక్రోమ్ గోల్డ్ కేస్	17 ..	72/-

డీలక్స్ పతుర్రకపు రకం (సైజు 7¾)

344	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 29/-
345	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	32/-
347	క్రోమ్ స్టీల్‌బాక్	7 ..	39/-
388	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	7 ..	42/-
348	క్రోమ్ స్టీల్‌బాక్	15 ..	52/-
349	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	15 ..	55/-
350	క్రోమ్ స్టీల్‌బాక్	17 ..	60/-
351	20 మైక్రోమ్ గోల్డ్ కేస్	17 ..	70/-

రౌండు (సైజు 8¾)

315	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 25/-
316	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	29/-
395	క్రోమ్ స్టీల్‌బాక్	7 ..	31/-
396	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	8 ..	34/-
317	క్రోమ్ స్టీల్‌బాక్ 15 జ్యూవెల్స్ షాక్ అండ్ డస్టు ప్రూఫ్	....	55/-
318	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్, షాక్ అండ్ డస్టు ప్రూఫ్ 15 జ్యూవెల్స్	....	60/-
337	వాటర్ ప్రూఫ్, షాక్ అండ్ డస్టు రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్ సెకండ్ సెకండ్	15 జ్యూ.	85-/

టొమ్యా (సైజు 6¾)

353-ఎ	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 35/-
354	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	38/-
384	క్రోమ్ స్టీల్ బాక్	7 ..	41/-
385	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	7 ..	43/-
355-ఎ	క్రోమ్ స్టీల్‌బాక్	15 ..	58/-
355-బి	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	15 ..	60/-
357	20 మైక్రోమ్ గోల్డ్ కేస్	15 ..	78/-

లేడీస్ (సైజు 5¾)

389	క్రోమ్ స్టీల్‌బాక్	5 జ్యూవెల్స్	రు 40/-
389	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	5 ..	45/-
390	క్రోమ్ స్టీల్‌బాక్	7 ..	42/-
391	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	7 ..	45/-
370-ఎ	క్రోమ్ స్టీల్‌బాక్	15 ..	58/-
370-బి	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బాక్	15 ..	60/-
372	18 కారెట్ గోల్డ్ కేస్	15 ..	18/-

బైమెటల్ (సైజు 4")

109	మాడర్న్ డిసైన్ బైమెటల్	రు	18/-
108	స్వీనమేడ్ అలారం అందమైనది		20/-
114	లేస్ మాడల్ అలారం		20/-
110	ఫ్రాన్స్ మాడల్ అలారం		35/-

NATIONAL WATCH STORES, (B) Post Box No. 6013, BOMBAY-12.

ఆహారం-అత్యంత అవసరం

దేశావసరాలను తీర్చి దాని ప్రతి క్యైపిపుడు కాను, ప్రతిక్షణం ఎక్కువగా ఆహారధాన్యాలను పండించాలి నేడు దేశాయకులు అది ఉంది ప్రస్తాలు. ఇది ఎప్పుడికో పొందించవలసిన లక్ష్యం కాదు ఇది ప్రస్తుతమే అత్యవసరం సమ్మ ఆహారతత్వం. ఇతర విషయా లిలాఫున్నా, స్వదేశంలో పండిన పంటలమీద ముఖ్యంగా ఆధారపడి వున్నది. ఈ అవసరాన్నిగుర్తించి సాధ్యమైనంత విపుల ప్రచారానికి తోడ్పడడం నిమిత్తమే ఈ విషయమై ఈ పత్రికలలో ప్రత్యేకంగా మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము ఈ 'ఆస్ప్రో' కూడా దీనికి సమాన ప్రాముఖ్యంగల ముఖ్యమైన అవసరం సమస్యలను ప్రపంచ ప్రజారోగ్య రక్షణను తోడ్పడుతున్నది.

'ఆ స్ప్రో'

ఎల్లరకు ఆరోగ్యప్రదాయిని అన్నమాటే

2 'ఆ స్ప్రో' బిళ్లలు జలుబునూ, జ్వరాన్నీ, బాధలనూ, పెంటనే నిర్మూలిస్తాయి

ASPRO

ఎందుకంటే, అత్యద్భుతమైన కొనరప్రాయమైన ఈ 'ఆస్ప్రో' బిళ్ల అనేకలక్షలమందికి, వారు జబ్బుపడినప్పుడు, స్వస్థత చేకూర్చి తోడ్పడుతున్నది.

'ఆ స్ప్రో' ఎంతోనిరపాయ మైనది కనుక పిల్లలుకూడా దీనిని సేవించవచ్చు

ధరకూడా అందుబాటుగావున్నది. 1½ అణాకు (3 బిళ్లలు) 15 అణాలకు (30 బిళ్లలు)